# రిపబ్లిక్ ఆఫ్ మాల్దీవ్స్ కొత్త రాష్ట్రపతి గా ఎన్నికైన శ్రీ అబ్దుల్లా యామీన్ అబ్దుల్ గయూమ్ కు ప్రధాన మంత్రి అభినందన లేఖ

నవంబర్ 18, 2013

ఎక్సెలేన్సి,

రాష్ట్రపతి ఎన్నికలలో మీ విజయాన్ని హృదయపూర్వకముగా అభినందిచటమనేది నాకు చాలా సంతోషాన్ని ఇస్తుంది. మీ గెలుపు మాల్దీవ్స్ లో ప్రజాస్వామ్య వాదాన్ని వినిపిస్తున్న వర్గాలందరికి కూడా ఒక గొప్ప విజయం. మీ నేతృత్వము లో, మాల్దీవ్స్ నిలకడ, శాంతి, పురోగతి మరియు అభ్యుదయ పథం లో మరింత ముందుకు వెళ్తుందని నాకు నమ్మకముంది.

భారత్ మరియు మాల్దీవ్స్ చారిత్రాత్మక, సాంస్కృతిక ఇంకా నాగరిక సంబంధములతో పెనవేయబడివున్నవి. రెండు దేశముల మధ్య వున్న దగ్గరి మరియు మైత్రీపూర్వక సంబంధాలకు భౌగోళిక సామీప్యత కూడా బలమైన పునాది వేసింది. భారత్ మాల్దీవ్స్ తో తన సంబంధాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని నేను తమరిని ఈ సంవత్సరం మొదలులో ఢిల్లీ లో కలిసినప్పడు చెప్పినదే, మరల ఈ సందర్భంగా పునరుద్ఘాటిస్తున్నాను. మీరు మీ పదవిని స్వీకరిస్తున్న ఈ వేళలో, మీ పదవీకాలం విజయవంతముగా వుండాలని నేను కోరుతున్నాను మరియు మాల్దీవ్స్ ప్రజల శాంతియుతమైన మరియు శ్రేయోపూర్వకమైన భవిష్యత్తు కొరకు మీరు చేసే కృషి కు భారత్ పూర్తి మద్దతు వుంటుందని హామీ ఇస్తున్నాను.

అత్యధిక పరిశీలన నుంచి నేను ఇస్తున్న ఈ హామీని తప్పక అంగీకరించండి.

(మన్మోహన్ సింగ్)